జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

శనివారం | 16 | ఆగస్టు | 2025 | పేజీలు: 15


## ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ప్రపంచంలోనే భారత్ అభివృద్ధిలో దూసుకుపోతుంది

ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

మైలార్దేవుపల్లిలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాలు ఆవిష్కరించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

2





### ముున్సిపల్ అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేయడం వల్లే

# అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కమిషనర్ శరత్ చంద్ర

మున్సిపల్ అధికారులకు ప్రశంసా పత్రాలు పంపిణి

పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, యూనిఫామ్, స్వెటర్లు, రేడియం జాకెట్లు, రెయిన్ కోట్లు పంపిణీ

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ అధికారులు సిబ్బంది కష్టపడి పనిచేయడం వల్లే అభివృద్ధి సాధ్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం విధి నిర్వహణలో ..మిగతా 2లో

### ఉత్తమ ఉద్యోగుల అవార్డు అందుకున్న

## రెవెన్యూ ఉద్యోగులు

ప్రశంసపత్రంఅందజేసిన అసెంబ్లీ స్పీకర్, జిల్లా కలెక్టర్,

అభినందించిన తహాశీల్దార్ ఉప తహాశీల్దార్



**బషీరాబాద్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శుక్రవారం రోజు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లాఎస్పీ నారాయణ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని ..మిగతా 2లో



## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):** భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్‌లోని గుర్రంగూడ, శ్రీనివాసపురం ..మిగతా 2లో

### మహనీయుల త్యాగఫలమే

## స్వాతంత్ర్యం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ..మిగతా 2లో

## మున్సిపల్ అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేయడం వల్లే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి...

ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, యూనిఫామ్, షూ, స్వెటర్, హ్యాండ్ గ్లౌజ్, రేడియం జాకెట్, రెయిన్ కోట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎక్కడ సమస్య ఉన్న త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. అందరూ కష్టపడి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచి రోడ్లను, డ్రైనేజీలను, చెత్తకుప్పలను శుభ్రం చేస్తూ ఉంటారని వారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వర్షాల ప్రభావం వల్ల అందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పద్మావతి పాప యాదవ్, సాగర్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కాలనీల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మొదటి పేజీ తరువాయి...

పంచాయతీ రాజ్ నగర్ కాలనీల్లో భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాలను పర్యటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నీరు నిల్వ సమస్యలపై కాలనీవాసులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక రూపొందించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వర్షాలు వస్తాయని ముందే అలర్ట్ ఇచ్చి, డ్రైనేజ్ నాలాలను శుభ్రం చేయించేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించినా, ఆ ప్రణాళిక వల్ల ఏమి ప్రయోజనం కలిగిందో అర్థం కావడం లేదు అని విమర్శించారు. ఎస్ ఎన్ డి పి నాల పనులు గతంలో చాలావరకు పూర్తి చేశామని ఉదాహరణకు లెనిన్ నగర్ వెళ్లాలంటే భయపడేవారు ఒక ఫ్లోర్ కాకుండా రెండో ఫ్లోర్ వరకు వర్షపు నీరు వెళ్లేది అలాంటి పరిస్థితులు ఇప్పుడు లేకుండా ఎంత పెద్ద వర్షం కురిసిన సాఫీగా నీళ్లు బయటకు వెళ్లిపోయే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ప్రజలు చాలా సురక్షితంగా ఉన్నారని ఎస్ ఎన్ డి పి నాలా పనులు పూర్తికాని ప్రాంతం అంటూ ఉంది అంటే కేవలం మిథిలా నగర్, సత్య సాయి నగర్ అసంపూర్తిగా ఉన్నాయని వీటి ప్రభావం వల్లే ఈ కాలనీలు రెండు కూడా ముంపుకు గురి అవుతున్నామని ఆమె పేర్కొన్నారు.అలాగే, ఎస్ఎన్డీపీ నాలా పనులు తక్షణమే ప్రారంభించి, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ పర్యటనలో మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ప్రపంచంలోనే భారత్

# అభివృద్ధిలో దూసుకుపోతుంది

**మైలార్దేవుపల్లిలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**పాల్గొని జాతీయ జెండాలు ఆవిష్కరించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ప్రపంచంలోనే భారత్ అభివృద్ధిలో దూసుకుపోతుందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్పొరేటర్ గారితో కలిసి వారిని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి, అభినందించి వారి సేవలను కొనియాడారు.

అనంతరం డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్, వాంబే కాలనీ, ఆనంద్ నగర్, పలు ప్రాంతాల్లో కూడా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలర్పించిన మహానుభావులను స్మరించుకుంటూ ఎందరో మహానుభావాల త్యాగ ఫలితం స్వాతంత్ర దినోత్సవం అన్నారు. ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం అర్పించి



భారతదేశానికి స్వతంత్రం సాధించారని కొనియాడారు. ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి సిద్ధాంతాలను ఆశయా సాధనకు లక్ష్యాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కొరకు అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. వికసిద్భారతి లక్ష్యంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రపంచ దేశాలని గమనిస్తున్నాయి అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద దేశంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అదిగే జనార్దన్, నవారు మురళీధర్ రెడ్డి, రావుల భాస్కర్, జోగి రవి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ నాయక్, రఘునాథ్, చిన్న, మజర్, రమణ గుప్తా, ఎన్ను శంకర్ రెడ్డి, ఉడుత లక్ష్మీ, రమేష్ ప్రభుదాస్ మల్లికార్జున్ రవి సచిన్, అమర్ కురుమూర్తి, అంజమ్మ, నందిని, అవినాష్, రాజ్ కుమార్, మల్లికార్జున్, సుమంత్, పృథ్వీ రాజ్, శివ, రామ రావు, శేఖర్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ జవాన్, శేఖర్, పారిశుద్ధ్య కార్మికులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

మొదటి పేజీ తరువాయి...

కార్యాలయం, కోర్టు చేవెళ్ల సొసైటీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, మార్కెట్ యార్డ్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా సమాఖ్య కార్యాలయాల ఆవరణలో, జెండా ఆవిష్కరించారు. అలాగే బిజెఆర్ యూత్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్, మహనీయులు జ్యోతిరావు పూలే, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహనీయుల త్యాగాలు ఉన్నాయని వారు చూపించిన మార్గంలో పయనించి వారి ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్,



వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్దన్, సత్తయ్య, మల్లేష్, నరేందర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మిట్టి మాణిక్య రెడ్డి, నరేందర్ గౌడ్, రవీందర్, సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, అధికారులు ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు తేజశ్రీ, శిరీష, బార్ అసోసియేషన్ సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు, బిజేఆర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగుల అవార్డు అందుకున్న రెవెన్యూ ఉద్యోగులు



మొదటి పేజీ తరువాయి...

బషీరాబాద్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న వెంకటేశం, కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ కుమార్ లు అందుకున్నారు. బషీరాబాద్ తాసిల్దార్ షాహిద బేగం, ఉప తాసిల్దార్ రుక్సానా బేగం తాసిల్దార్ సిబ్బంది అభినందించారు.

ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు ఉన్నతాధికారులు ఈ అవార్డు అందజేయడం జరిగింది. ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తమ అవార్డుతో మరింత పని భారం పెరిగిందని అన్నారు. రెవెన్యూ కు సంబంధించిన పనులను సామాన్య ప్రజలకు మా పరిధిలో ఉన్నా పనులను వెనువెంటనే చేస్తామని పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా మండల ప్రజలు రాజకీయ నాయకులు అభినందించారు.

# మండల కేంద్రంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర ఆవరణలో మండల తహసిల్దార్,మండల పరిషత్ కార్యాలయంలో,మండల విద్యా వనరుల కేంద్రం లో,వ్యవసాయ అధికారి కార్యాలయంలో చౌడాపూర్ మండల వివిధ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అధికారులు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో పలువురు నాయకులు మాట్లాడుతూ. ..భారతదేశం స్వేచ్ఛగా జీవించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.ఈ రోజున మనకు స్వతంత్ర దేశాన్ని అందించడానికి కృషి చేసిన మన ధైర్య స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను స్వతంత్ర దినోత్సవ వేడుకలలో మనం గుర్తు చేసుకుంటాము. భారతదేశ పౌరులుకు ఈ ప్రత్యేక రోజున గుర్తు చేయడం,

మన దేశం యొక్క సుదీర్ఘమైన మరియు ఆసక్తికరమైన చరిత్ర గురించి మరింత తెలుసుకోవడానికి మరియు భారతదేశ భవిష్యత్తు కోసం వారి ఆలోచనలను పంచుకోవ డానికి ఒక అవకాశంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటారని అన్నారు. అదేవిధంగా మన దేశం గొప్ప సంస్కృతికి, భిన్నత్వంలో ఏకత్వానికి, అన్ని మతాల పట్ల గౌరవానికి ప్రసిద్ధి చెందిందని మరింత మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి మనం ఈ విలువలను కాపాడుకోవాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వహీదా ఖాతుమ్,ఎంపీడీవో సోమలింగం,ఎంఈఓ రామచంద్రయ్య,

ఏఓ పరిమళ,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మోమిన్పేట్ మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

## వివిధ ప్రభుత్వ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ నిర్వహించారు

**మోమిన్ పెట్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు జెండాను ఎగరవేసిన ఎమ్మార్వో రవీందర్ మాట్లాడుతూ నేటి మన ఈ స్వాతంత్ర సంబరం ఎందరో త్యాగాల వీరుల త్యాగఫలం భరతమాత దాస్య విమోచన శుభదినముగా పేర్కొన్నారు వివిధ పార్టీ కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరించారు ఎంపీడీవో కార్యాలయం పైన ఎంపీడీవో విజయలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైన డాక్టర్ సృజన వ్యవసాయ అధికారి కార్యాలయం పైన వ్యవసాయ అధికారి భూపతి జయశంకర్ పోలీస్ స్టేషన్ కార్యాలయం అయిన ఎస్సై అరవింద్ వివిధ పాఠశాలల్లో హాస్టల్లో



వివిధ పార్టీ కార్యాలయాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామపంచాయతీ సెక్రటరీలు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సెక్రటరీ త్రివర్ణ పతాకాన్ని ఘనంగా అంగాళంగా వైభవంగా ఎగుర వేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# యూనిక్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం



**పరిగి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** పట్టణంలో యూనిక్ పబ్లిక్ స్కూల్ లో జామేతు సాలిహాత్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హాఫీస్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య కొరకు ఎందరో యోధులు పోరాడి మనకు స్వాతంత్రం అందించారని అన్నారు. అదే విధంగా 1857 నుండి 1900 సంవత్సరము వరకు 2 లక్షల పైగ ముస్లిం ఉలేమాలు భారత దేశం కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. ఢిల్లీ నుండి పానిపట్ వరకు రహదారులలో గల చెట్లకు ఆంగ్లేయులు ముస్లిం స్వాతంత్ర్య సమరయోధులను హతమార్చి ఆ చెట్లకు వేలాడ దీశారని అన్నారు. ఇన్ని త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్యమును కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని, వారి అడుగుజాడలలో నడచి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలని, దేశం పట్ల గురువుల పట్ల తల్లిదండ్రులు తోటి సమాజంలో అందరితో సగౌరవమైన జీవిత విధానం అలవర్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా మంచి విద్య నేర్చుకొని గురువుల పేరు నిలబెట్టాలని కోరుతూ విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బషీర్, హాని పటేల్, గౌస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ ఖాన్ పెట్ ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**పరిగి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవంను రూఫ్ ఖాన్ పెట్, బాబాపూర్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఐ. నర్సింహా, సెక్రటరీ సంతోష, నీరటి అనసూయా శ్యామ్ సుందర్ ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలయ్య, ఆంజనేయులు, ఇ.పాండు రంగం, దామోదర్, యన్. నరసింహ భీమయ్య, వెంకట్, నరేశ్, వెంకటేశ్, యాదయ్య, నవీన్ తోపాటు గ్రామ పెద్దలు యువజన నాయకులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



**మోమిన్ పెట్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలఅభివృద్ధికి కృషిచేసిన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించడం జరిగిందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి సూపరింటెంట్ రాజ మల్లయ్య ఏపీవో శంకర్ టేకులపల్లి పంచాయతీ కార్యదర్శి మాధవి ఉత్తమ ఉద్యోగ అవార్డు ప్రశంస పత్రాలను అందుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషిచేసి మంచి పేరు తెచ్చుకున్నప్పుడే పై అధికారులు గుర్తించి ఉత్తమ ఉద్యోగి అవార్డులను అందజేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మోటార్స్ కార్ సర్వీసింగ్ సెంటర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని కొడంగల్ రోడ్డులో లక్ష్మాపూర్ గేట్ ఎదురుగా నూతన ంగా ఏర్పాటు చేసిన తెలంగాణ మోటార్స్ కార్ సర్వీసింగ్ మల్టీ స్పెషాలిటీ మెకానిక్ సెంటర్ ప్రారం భోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి షాప్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాజమాన్యం ఎమ్మెల్యే ని సన్మానించారు.

# ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటలు చేసిన మహానుభావులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి**

**పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** భారతదేశ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన మహానుభావులను ప్రతి ఒక్కరు స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మనం సంతోషంగా,స్వేచ్ఛగా ఉన్నామంటే అలనాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలితమే అని అన్నారు. భారతీయులం ప్రతీ ఒక్కరం వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి హనుమంత రెడ్డి, చర్ల రామకృష్ణా రెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, వావిల్ల బుగ్గయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కి రెడ్డి, మాయ బాలనర్సయ, శరత్ రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, రొండ్ల రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ రెడ్డి, దొడ్ల సాయిరెడ్డి, అమర్నాథ్ యాదవ్, కృపాల్ రెడ్డి, రమేష్ గుప్త, మోహన్ రెడ్డి, వీరన్న, సాయి బాబ, మల్లేష్ యాదవ్, రాజిరెడ్డి, యాదగిరి వడ్డెర, రొండ్ల మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెస్త్రీ, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేన రెడ్డి, మల్లా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, స్వామి, నరసింహ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, వెంకటేష్,రవి, దామోదర్ రెడ్డి, బాల శౌరి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, రాములు, నాగరాజు, సోమనర్సయ్య, కొల వేంకటేశ్వర రావు, దశరథ్, వెంకట్ రెడ్డి, రవి, భాస్కర్, లక్ష్మమ్మ యాదవ్, కృష్ణారెడ్డి, భూలక్ష్మి, ప్రకాష్, సోమి రెడ్డి, రాజు ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**జాతీయ పతాకాని ఆవిష్కరించిన అధికారులు**



**తాండూర్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి :-** భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా జరిగాయి. తాండూర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ తారా సింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి యంఎ సత్తార్, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ఎంఈఓ వెంకయ్య గౌడ్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం బాలయ్య, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద, సూపర్వైజర్ నిర్మల, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఈఈ సత్యనారాయణ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ కార్యాలయ వద్ద డిఈ తేజ్ బాబు, ఎస్ టి ఓ కార్యాలయం వద్ద ఎస్ టి ఓ వెంకరమణ, ఎల్మ కన్య కోఆపరేటివ్ సొసైటీ వద్ద ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, నీటి పారుదల శాఖ , రోడ్లు భవనాల శాఖ, గనులు భూగర్భ జల శాఖ, అగ్నిమాపక శాఖ కార్యాలయాలతో పాటు వివిధ గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనమంతా సంతోషంగా ఉన్నామని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వికారాబాద్ ఎన్నెపల్లిలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా పరాయి పాలన అంతమై మనం సంతోషంగా ఉన్నామని, వారి త్యాగాలకు ఎంతో రుణపడి ఉండాలని కోరుకుంటూ... దేశ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఎన్ శుభప్రద పటేల్, నాయకులు అనంతరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోపాల్, కమాల్ రెడ్డి తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలో పరిగి వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సమావేశమును విజయవంతం చేద్దాం రండి

**చౌడపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య**



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 16 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిదిలోని కొత్తపల్లి గ్రామంలో ఈరోజు పరిగి లో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సమావేశమును విజయవంతం చేద్దామని చౌడపూర్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మొగులయ్య కొత్తపల్లి గ్రామ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ 2000 నుండి4000 వేల రూపాయలకు వికలాంగులకు పెన్షన్ 4000 నుండి 6000 వేల రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని అదేవిధంగా పూర్తి అంగవైకల్యం గలవారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని గత మూడున్నర సంవత్సరాలుగా కొత్త పెన్షన్ అర్హులందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య కోరారు.ఇందులో భాగంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు శారద గార్డెన్ పరిగి నియోజకవర్గానికి పెన్షన్ దారులు భారీగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ సలహాదారులు పెంటల చెన్నయ్య,ఆంజనేయులు,కొత్తపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరసింహు,కృష్ణయ్య,శ్రీను విజయ్,పెంటయ్య మరియు గ్రామస్తులు మహిళలు వికలాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**డాక్టర్ బి నాగేందర్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రిలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి జి జి హెచ్ మహేశ్వరం , వనస్థలిపురం సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ నాగేందర్ డాక్టర్ కృష్ణ వనస్థలిపురంలో ఏరియా హాస్పిటల్ లో స్వాతంత్ర్య దినోత్సవం స దర్భాంగా జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించినారు ఎంతోమంది అమరవీరుల త్యాగాల వలన మనకు ఈ స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు స్వాతంత్ర్యం సాధన నుంచి ఆధునిక దేశ నిర్మాణం వరకు ఎంతోమంది త్యాగదనుల కృషి ఉందని అన్నారు మన జాతి ప్రస్థానంలో తమ జీవితాలను అర్పించిన మహనీయులను స్మరించుకుంటూ శిరస్సు వంచి నమస్కరిస్తూదేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ జయమాల డాక్టర్ రాజ్ కుమార్ డాక్టర్ సునీత డాక్టర్ అనిత వివిధ విభాగాల అన్ని హెచ్ ఓ డి లు పాల్గొన్నారు, ప్రొఫెసర్ లు,నర్సులు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

# జయ ప్రకాష్ నగర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని జయప్రకాష్ నగర్ కాలనీలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కాలనీ అధ్యక్షులు సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ తో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచుకొని ఒకరికొకరు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రకాష్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించిన కాలనీ అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ ను ఆయన అభినందించారు. కుల మతాలకతీతంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ తెల్ల దొరల బానిస సంకెళ్ల నుండి దేశ ప్రజలు విముక్తి పొందేందుకు ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తమ ప్రాణాలను ఫణంగా పెట్టారన్నారు. నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామంటే వారి త్యాగాల ఫలితమే అన్నారు. కుల మతాల కతీతంగా అందరూ కలిసిమెలిసి ఉంటూ ఆ మహానుభావులు అందించిన త్యాగాల ఫలాలను ప్రతి ఒక్కరు అనుభవించాలన్నారు. దేశంలోని ప్రజలందరూ కలసికట్టుగా ఉంటే ఏ శక్తి భారత జాతిని విడదీయ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నగర్ కాలనీ గౌరవాధ్యక్షులు రాళ్ల. శివరామ చారి, గౌరవ సలహాదారులు సయ్యద్ పాషా, రవీందర్ రెడ్డి, మహేశ్వరం శ్రీనివాస చారి, ట్రెజరర్ పావని కిరణ్, ఉపాధ్యక్షులు కడియం హరిప్రసాద్, జాయింట్ సెక్రెటరీలు బొడ్డుపల్లి శ్రీనివాస చారి,బి.యాదగిరి చారి, జనరల్ సెక్రెటరీ షేక్ నిరంజన్ వలి, కమిటీ సభ్యులు షేక్ జానీ, అంకం వెంకటయ్య,

నాగరి వెంకటేష్, చర్లపల్లి కృష్ణ, మహమూద్, సయ్యద్ ఇస్మాయిల్, గంగాధరి వెంకన్న, ఫయాజ్, సందీప్, పిట్టల రమేష్,

రమేష్, రామేశ్వరమ్మ, కల్పనా రెడ్డి, సత్తెమ్మ, రాజ్యలక్ష్మి జయ ప్రకాష్ నగర్ కాలనీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలం కాటేసిన వారి పిల్లలకు మిత్రుల అండ



**బొంరాస్ పెట్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోడిగంటి వెంకటేష్ అతని భార్య కోడిగంటి లక్ష్మి ఈనెల 2 వ తేదీన పరిగి సమీపంలోని సుల్తాన్పూర్ గేటు సమీపంలో ప్రమాదవశత్తు ద్విచక్ర వాహనంపై ప్రమాదానికి గురై ఇరువురు మృతి చెందడం జరిగింది. అయితే వారికి ఒకరు అమ్మాయి,అబ్బాయి ఉన్నారు. ఇద్దరు తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాథ గా మారిన పిల్లలకు కాలమే కాటేసిన తమ కుటుంబానికి అండగా వెంకటేష్ పదవ తరగతి(2003-04) జడ్పీహెచ్ఎస్ -బొంరాస్ పెట్ బ్యాచ్, మిత్రులందరు కలిసి 51,000/- నగదును అందించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు , మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గ్రామపంచాయతీ టక్టర్ నిలిపివేత



**బొంరాస్ పెట్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని లోతుకుంట గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ఇంజన్ గ్రామంలోని ఇండ్లకు వెళ్లే రోడ్డుపై నాలుగైదు రోజుల నుండి అడ్డంగా నిలిపివేయడం జరిగింది. ఇలా నిలిపివేయడంతో ప్రజలు తమ ఇంటికి వెళ్లడానికి ఆటంకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. టక్టర్ నిలిపివేత సరైన ప్రదేశానికి మారిస్తే బాగుంటుందని తాండ వాసులు కోరుకుంటున్నారు.

## వ్యవసాయ కార్యాలయలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 15 : వికారాబాద్ జిల్లా** చౌడాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం లో మండల వ్యవసాయ అధికారి పరిమళ గారు 79.వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి దేశభక్తి గీతాలు ఆలపిస్తూ దేశ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్, చౌడా పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ0 సీనియర్ నాయకులు డా..అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పి.అశోక్ చౌడాపూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు బి.శ్రీనివాస్ . బీజేపీ సీనియర్ నాయకులు సి.బంధయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య,మైనారిటీ నాయకులు ఎం డి. ఇస్మాయిల్,విజయ్ శ్రవణ్ కుమార్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా79వ స్వాతంత్ర దినోత్సవం



**బషీరాబాద్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

బషీరాబాద్ మండలంలో గురువారం రోజు 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది బషీరాబాద్ మండల కేంద్రంలో తశీల్దార్ కార్యాలయం ముందు, తాశీల్దార్ షాహిద్ బెగం, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో తిరుమల స్వామి,,పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నుమిన్ ఆలీ, సొసైటీ కార్యాలయం ముందు చైర్మన్ వెంకటరామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయం నందు వైస్ చైర్మన్ చందర్ నాయక్ ,బషీరాబాద్ గ్రామపంచాయతీ సెక్రెటరీ , బ్రిలియంట్ స్కూల్ శేఖర్ సార్, ఎమ్మార్పీఎస్ భవనం నందు జాతీయ జెండా ఆవిష్కరించి జరిగింది. పలు గ్రామాలలో దామర్ చెడ్, ఎక్మాయి, నావల్గా, మైల్వార్, జీవన్గి గ్రామపంచాయతీ గ్రామ సెక్రెటరీ ప్రకాష్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వెంకటేష్ మహారాజ్, ఎంపీఓ విజయ్ కుమార్, సూపర్డెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేరా□న్ ,సెక్రటరీ జయకర్, ఎంపీడీవో సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, ఎమ్మార్వో సిబ్బంది,పోలీస్ సిబ్బంది,



మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మోహన్, సత్యం,నరేష్ చౌహన్,మండల అధికారులు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మహేష్ రెడ్డి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహేష్ రెడ్డి విధి నిర్వహణలో తన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ గ్రామ అభివృద్ధిలో తన యొక్క పనిని గుర్తించి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా గుర్తించి కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదగా నేరెళ్లపల్లి మహేష్ రెడ్డి ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకోవడం జరిగింది

## ఉత్తమ సిఐగా భీమ్ కుమార్

### - స్పీకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15(ప్రజాజ్యోతి) వికారాబాద్ ఎస్ హెచ్ఒ గా విధులు నిర్వహిస్తున్న భీమ్ కుమార్ ఉత్తమ సిఐగా ప్రశంసాపత్రం అందుకున్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. వికారాబాద్ పట్టణ సిఐ గా విధులు నిర్వహిస్తున్న భీమ్ కుమార్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి సమక్షంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ధారూర్ ఏఎంసి చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీ హంసవాహిని విద్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తాండూర్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి :- భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తాండూరు పట్టణంలోని శ్రీ హంసవాహిని విద్యాలయంలో పాఠశాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యా రాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెను మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రావడానికి ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషి ఫలితమే నేడు జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సిసిగా విజయకుమార్



వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15( ప్రజా జ్యోతి): కలెక్టర్ పేసి లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సీసీగా విధులు నిర్వహిస్తున్న విజయకుమార్ స్పీకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమక్షం లో రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి తదితరులు ఉన్నారు.

# ఉన్నోళ్ళకేనా ఇందిరమ్మ ఇల్లు...!

**ఇల్లు లేక గుడిసెలో జీవనం సాగిస్తున్నా ఓ నిరుపేద కుటుంబం**

**భారీ వర్షానికి అతలాకుతలమైన పేద కుటుంబం**

**పసి పిల్లలతో నిద్రిస్తుండగా భారీ వర్షంతో గుడిసెలోకి చేరిన నీరు**

**పదకొండు సంవత్సరాలుగా భార్య ఇద్దరు పిల్లలతో సహా తన తల్లితో గుడిసెలోనే నివాసం**

**వర్షానికి తడిసి రాత్రంతా చలిలో వణుకుతూ పసి పిల్లలు**

**ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించాలని మొరపెట్టిన బాధితుడు**





పరిగి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) : ఉండటానికి ఇల్లు లేక గుడిసెలో జీవనం సాగిస్తున్నా ఓ నిరుపేద కుటుంబం బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గుడిసెలోకి వర్షపు నీరు చేరి పసి పిల్లలతో సహా కుటుంబం సభ్యులు తడిసి రాత్రంతా వణుకుతూ తెల్లవారువరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. పార్టీలు, పాలకులు, మారినా మా సొంతింటి కళ నెరవేరేదెన్నడు అంటూ ఆ కుటుంబం సభ్యులు ఆవేదనకు వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన వనరాసి వెంకటేష్, తన తల్లి భార్య పిల్లలతో కలిసి సొంతిల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేక ఓ గుడిసె వేసుకొని ఆ గుడిసెలో జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు సంతానం తో పాటు ఇతని తల్లి కూడ వీరితో ఈ గుడిసెలోనే నివాసం వుంటున్నారు. ప్రతి ఏడాది భారీ వర్షాలకు గుడిసెలోకి నీరు చేరడంతో కుటుంబమంతా తడవడమే కాకుండా దుప్పట్లు, బియ్యము, నిత్యవసర సరుకులు పూర్తిగా తడిసి బురద మయం అవుతున్నయంటూ బాధితుడు వెంకటేష్ వాపోయాడు. అసలే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు కొనలేని పరిస్థితి మాది అలాంటి మాకు భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి ఇలాంటి పరిస్థితులు ఎదురవడంతో గ్రామంలో బిక్షం ఎత్తుకునే పరిస్థితి నెలకొంది అంటూ వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీలకు అతీతంగా ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అనుకున్నాం కానీ ఇల్లు మంజూరు చేయండి అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులను అడిగినప్పుడల్లా మీరు ఇతర పార్టీలకు చెందినవారు అంటూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం లేదంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గుడిసెలోకి భారీగా వర్షం నీరు చేరి బియ్యము దుప్పట్లు ఇతర వస్తువులు పూర్తిగా తడిసి పోవడంతో చేసేది ఏమీ లేక అదే రాత్రి కళ్ళు కనిపించని తన తల్లిని పసిపిల్లలను తీసుకొని గ్రామంలోని పాఠశాలలో చలికి వణుకుతున్న పసికందులను చూసి బోరున విలపిస్తూ తెల్లవారువరకు ఎదురు చూశామని బాధితుడు వెంకటేష్, కంటతడి పెట్టుకున్నాడు. కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూనే ఇల్లు లేని పేదవారు మాకు ఇల్లు మంజూరు చేయాలని అడిగిన పట్టించుకోవడం లేదని, నాలాంటి నిజమైన అర్హులకు ఇల్లు మంజూరు చేయకుండా ఇల్లు ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇల్లు కట్టబెడుతూ మాలాంటి నిరుపేదలకు అన్యాయం చేయడం సరైన పద్ధతి కాదని అన్నాడు. పరిగి నియోజకవర్గంలో నాలాంటి ఇల్లు లేని పేదలు ఎంతోమంది ఉన్నారు దయచేసి మీ రాజకీయాలను పక్కనపెట్టి నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పాలకులను అధికారులను బాధితుడు వేడుకున్నాడు. పేదవారి ఇంటి నిర్మాణాలకు ఆదుకుంటామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఇల్లు లేని ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చేందుకు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయాలని ప్రాధేయ పడుతున్న జాలి చూపడం లేదని బాధితుడు అన్నాడు. గ్రామస్థాయి మండల స్థాయి నాయకులు మాత్రం వారి సొంత డబ్బులు ఇస్తున్నట్టు వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డాడు. నిజమైన అర్హులకు పార్టీలను అంటగడుతూ... కమిషన్లు తీసుకుంటూ అనర్హులకు ఇల్లు మంజూరు చేయడం సరైన పద్ధతి కాదని, ప్రజా ప్రభుత్వంలో పరిగి నియోజకవర్గంలో సుమారు 80 నుండి 90% వరకు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. తప్ప నిజమైన అర్హులకు ఇల్లు దక్కలేదని పరిగి నియోజకవర్గంలోని ఇల్లు లేని బాధిత కుటుంబాలు వాపోతున్నారు. రాజకీయ నాయకులకు ఎన్నికల సమయంలోనే పేదవారు గుర్తుకొస్తారు ఎన్నికల తర్వాత వారు ఏమైపోయినా పర్వాలేదా ఓట్ల కోసం వారి ఇళ్ల దగ్గరికి వెళ్లి మీకు అది చేస్తాం ఇది చేస్తా మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామంటూ పేదలకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్న అనంతరం వారిని పట్టించుకోవడం లేదు వారికి ప్రజలకు ఏదైనా సమస్య వస్తే అట్టి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల బడా నాయకుల దగ్గరికి వెళ్లి అడిగితే రోజుల తరబడి ఇంటి దగ్గరికి తిప్పుకుంటున్నరే తప్ప ఆ సమస్య పరిష్కారానికి మాత్రం వారు కృషి చేయడం లేదు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా అధికారులు స్పందించి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బాధితులు వెంకటేష్ తో పాటు ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని వారు కోరారు.



## స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్ధతిలో నాడు అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు

# నేటికీ స్ఫూర్తిదాయకం

**స్వాతంత్ర్య పోరాటంలో మహానుభావుల సేవలు చిరస్మణీయం**

**ఎంతో మంది మహనీయుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్య వేడుకలు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని పలు డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ చైతన్య స్కూల్ కూకట్ పల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరైన స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాలను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణపాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి సమకూర్చి పెట్టారని, ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరు గని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని అన్నారు. బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్నఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్చిన్నం చేయడానికి ప్రయతిస్తున్నాయని, వారి నుంచి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వాతంత్ర పోరాట వీరులను స్మరిస్తూ.. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు లో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తు న్నామన్నారు.

రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ శ్రీనివాస్ రెడ్డి, విజయ గణపతి ఆలయ చైర్మన్ రాకేష్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమంత్, అశోక్, విఠల్ రెడ్డి, నరసింహ యాదవ్, జమీల్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్, శ్రీనివాస్ రెడ్డి, ఆదిరెడ్డి, కనకయ్య, కలికోట శంకర్, మహేష్, బండి సుధా, స్వరూప గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, శివ కుమార్ గౌడ్, ప్రసన్న, భరత్, రాము గౌడ్, జెల్ల శివ, పర్వేజ్, జాన్ దేవదానం, జిబిన్, అంజిరెడ్డి,

శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజ, కోఆర్డినేషన్ మురళి కృష్ణ, ప్రిన్సిపాల్ సునీల, డీన్ శ్రీనివాస్,

ఇంఛార్జిస్ సంతోష్, దుర్గ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ చైతన్య సాయి నగర్ బ్రాంచ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు15 (ప్రజా జ్యోతి)** భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హయత్ నగర్ లోని సాయి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని గుర్తు చేస్తూ గట్టిగా నినదించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సాయి నగర్ బ్రాంచ్ ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ తెల్లదొరల పాలనలో భారతజాతి ఎన్నో చిత్రవధలకు గురయ్యారని, నిరంకుశ పాలన కొనసాగిస్తూ దేశ ప్రజలను హింసించారన్నారు. తెల్ల దొరల బానిస సంకెళ్లను విముక్తి చేసేందుకు ఎందరో మహాను భావులు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని అసువులు బాసారన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామని, వారి త్యాగాలను మనం గుర్తించి నిత్యం వారిని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, వంటి ఎందరో గొప్ప వ్యక్తులు తెల్ల దొరలకు ఎదురొడ్డి నిలిచి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని ప్రతి విద్యార్థి ఒక మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు మాదిరిగా దేశంలో చోటు అవినీతి అక్రమాలపై పోరాటం చేయాలన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, పాటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏజీఎం సతీష్, ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘువంశీ, ఏవో ప్రమోద్,

డీన్ రఘుపతి, సి బ్యాచ్ ఇన్చార్జ సోమయ్య, ప్రైమరీ ఇన్చార్జ్ స్వరూప రాణి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మాధవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాక ఆవిష్కరణ

**79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**



**మోమిన్ పెట్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు శుక్రవారం దుర్గం చెరువు గ్రామపంచాయతీ కార్యాలయం పైన పంచాయతీ సెక్రెటరీ అనిత రెపరెపలాడే తివర్ణ ప్రతాక ఆవిష్కరణ చేశారు ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లోలో గ్రామ యోజన సంఘాలలో త్రివర్ణ ప్రతాకాన్ని ఘనంగా ఎగరవేశారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎందరో మహానుభావులు యోధుల పోరాటముతో మనకు స్వతంత్రం లభించిందని అన్నారు మహాత్మా గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ భగత్ సింగ్ ఝాన్సీ లక్ష్మీబాయి ఎందరో మహానుభావులు ఆంగ్లేయులతో పోరాడి మనకు స్వాతంత్రం సంపాదించారు వారి మేలును మరువలేమని అన్నారు త్యాగమూర్తుల వలన మనము స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## గౌతమీ నగర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):** స్వదేశీ పరిజ్ఞానంతో స్వయం సమృద్ధికి దేశం చేరుకునే విధంగా సమాయత్తమవుదామని జనం కోసం అధ్యక్షుడు, గౌతమీనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు, విఆర్ రెసిడెన్సీ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు.స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌతమీనగర్, విఆర్ రెసిడెన్సీ కూడలిలో జాతీయ జెండాను ఎగురవేసి తదనంతరం ఆయన మాట్లాడుతూ%ొ% ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తున్న భారత్ పై అక్కసుతో కుట్రలు పన్నుతున్న వారి ఆశలను అడియాసలు చేసే విధంగా భారత్ సమాయత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు.డిఫెన్స్ తో పాటు స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ ఉన్నత శిఖరాలను చేరుకునే రోజు ఎంతో దూరం లేదని ఆయన అన్నారు.ఆత్మనిర్భర భారత్ సాధించి తీరుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నూనె సురేందర్, సాయికుమార్,నాగభూషణం, ఆదిశేషయ్య, అశోక్ కుమార్, నర్సింహ, సుబ్బరాజు,త్రినాథ్, రామస్వామి,శ్రీనివాస్ రెడ్డి, సురేష్,అప్పిరెడ్డి,తనవ్, శ్రీరాం,తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఎంఆర్జీ ఫామ్ హౌస్ పై

# పోలీసుల దాడులు

**హుక్కా సేవిస్తున్న 7 మంది నిందితుల అరెస్ట్**


**నిందితుల నుండి ఒక స్కూటీ, 5 సెల్ ఫోన్లు, హుక్కా సామాగ్రి స్వాధీనం**

**ఫామ్ హౌస్ యజమానిపై కేసు నమోదు**

**ఫామ్ హౌస్‌లలో నిబంధనలకు విరుద్ధంగా పార్టీలు నిర్వహిస్తే చర్యలు తప్పవు**

**శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి**





**రాజేంద్రనగర్, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా ఓ ఫామ్ హౌస్ లో హుక్క సేవిస్తున్నరన్న పక్క సమాచారంతో పోలీసులు దాడులు చేసి నిందితులను అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండ గూడ లో చోటు చేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గండిగూడ లో ఉన్న ఎంఆర్జి ఫామ్ హౌస్ లో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా పార్టీ నిర్వహిస్తూ హుక్కాసేవిస్తున్నారని పక్క సమాచారం రావడంతో గురువారం రాత్రి శంషాబాద్ పోలీసుల బృందం ఒక్కసారిగా దాడులు నిర్వహించి తనిఖీలు నిర్వహించగా కుక్క సేవిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఫామ్ హౌస్ లో హుక్కా సేవిస్తున్న 7 మంది నిందితులు హైదరాబాద్ పాతబస్తీకి చెందిన మహమ్మద్ దస్తగిరి, షేక్ అసద్, అర్బజ్ షరీఫ్, సయ్యద్ అర్బజ్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ రిహాన్, మహమ్మద్ ఫరజ్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక స్కూటీ, 5 సెల్ ఫోన్లు, హుక్క సేవిస్తున్న సామాగ్రి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు. పట్టుబట్ట నిందితులో అందరూ విద్యార్థులే ఉన్నారు. అడ్డుపడ్డ ఏడు మంది నిందితుల్లో ఒక మైనర్ కూడా ఉన్నారన్నారు. గతంలోనూ గండిగూడ లోని ఎంఆర్జీ ఫామ్ హౌస్ లో ఇలాంటి ఘటనలు జరిగాయని అప్పట్లో ఫామ్ హౌస్ పై కేసులు కూడా ఉన్నాయన్నారు. ఇప్పుడు ఫామ్ హౌస్ యజమానిపై కూడా కేసు నమోదు చేశామన్నారు. ఫామ్ హౌస్ లో ఎలాంటి అసాం ఘిక కార్యక్రమాలు జరిగిన ఫామ్ హౌస్ యాజమాన్య బాధ్యత వహించాలన్నారు. నిబంధనల విరుద్ధంగా ఫామ్ హౌస్ లో పార్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శంకర్ పల్లి పట్టణంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శంకర్ పల్లిబీ ఆగస్టు 15.( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి పట్టణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నాయకులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ఎదుట కమిషనర్ యోగేష్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో వెంకయ్య గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ సురేందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట సిఐ శ్రీనివాస్ గౌడ్, శంకర్ పల్లి పిఎసిఎస్ వద్ద చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మాజీ ఎంపీపీ విష్ణు పంతులు సత్యనారాయణ, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ భానుర్ వెంకటరామిరెడ్డి, స్థానిక ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రకాష్ గుప్తా, శంకర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత అవార్డు-25కు పి.రామకృష్ణ ముదిరాజ్ ఎంపిక

**ఈనెల 19న అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో అందజేత**



**హైదరాబాద్, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు-2025, జాతీయ ఐక్యత అవార్డు-2025 లను సామాజిక సేవలందిస్తున్న పి.రామకృష్ణ ముదిరాజ్ ను ఎంపిక చేశామన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దండ్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త వైద్య రత్న లైయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్, జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.

## యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు**



**చేవెళ్ల ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** యువత దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ కాంచనలత జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కాంచనలత మాట్లాడుతూ... 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను, వారి సేవలను కొనియాడారు. యువత దేశభక్తి బాధ్యత భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వేడుకల్లో బోధన బోధ నేతల సిబ్బంది విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు ఐక్యత స్వేచ్ఛ సమానత్వం వంటి విలువలను ప్రతిబింబించడమే కాకుండా వాటిని కాపాడే ప్రేరణను అందించాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే మనం పిలుస్తున్న స్వేచ్ఛ వాయువులు

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** నాటి స్వాతంత్ర యోధుల పోరాట ఫలితమే నేడు మనం పిలుస్తున్న స్వేచ్ఛావాయువులు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ పేర్కొన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రమేష్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలోను స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నాయకుల సేవా నిరతిని గుర్తుంచుకొని దేశ అభివృద్ధి కోసం వారి బాటలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోరాటాల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**

**జాతీయ జెండా ఎగరవేసి, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** పోరాటాల త్యాగాల ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం క్యాంపు కార్యాలయంలో మార్క్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత లివర్ హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపులో కాలేయ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా భారతదేశంలో స్వతంత్రం లభించింది అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉచిత వైద్య శిబిరం డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎన్ సి హాస్పిటల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సిఐ నరసింహారాజు**



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో గల ఆర్ ఎన్ సి హాస్పిటల్ లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలానగర్ సిఐ నర్సింహ రాజు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎన్ చైర్మన్ డాక్టర్ చేపురి రమేష్, ఆపరేటింగ్ మేనేజర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగాలను మరవద్దు

**పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన సమరయోధుల త్యాగాలను మరవద్దని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం లో భాగంగా బస్తి లోని పలుప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాల్లో హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి. నరసింహా ముదిరాజ్ పేర్ని ధర్మారావు, కె.వి.రాజు అంతరాములు, ఎం. శ్రీనివాస్, ఏ ప్రభాకర్, ఆర్ తిరుపతిరెడ్డి, పి. శంకర్ రెడ్డి, తాటి కిరణ్, జి శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, మోహన్ రెడ్డి, బాల్రెడ్డి, చంద్రయ్య, పండు గౌడ్, ముత్యం వెంకటరెడ్డి, వీరయ్య, రాజయ్య, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్ ప్రకాష్, ఎల్లయ్య, నరసింహ, రామకృష్ణ, డి తిరుపతిరెడ్డి, వి యాదవ రెడ్డి, లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, వీరేశం, కె యాదగిరి, పి. లక్ష్మి, అరుణ, లత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





**జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**తిరంగ ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు**

**చేవెళ్ల ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ కేంద్రంలో భారత్ మాతా కీ జై వందేమాతరం నినాదాలతో జాతీయ జెండాను చేత పట్టుకుని తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం మాట్లాడుతూ... భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం భారతదేశం అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అమరులైన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆ మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారు చూపించిన మార్గంలో పయనిస్తూ వారి ఆశయాలను సాధించాలన్నారు. బిజెపి పార్టీ అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. కేంద్ర సౌభ్రాతృత్వ భావనతో మనందరం ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో భారతదేశంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధార్మిక పరిషత్ రాష్ట్ర సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, పత్తి సత్యనారాయణ, సామ కృష్ణారెడ్డి, బాల్ రెడ్డి, వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, నాగరాజు, కరుణాకర్, బిజెపి చేవెళ్ల బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఎందరో వీరయోధుల ప్రాణత్యాగాల ఫలం మన స్వతంత్ర భారతం

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** వీరయోధుల ప్రాణత్యాగాల ఫలం మన స్వతంత్ర భారతదేశం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గాజులరామారం చౌరస్తా వైఎస్ఆర్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ.. ఆయన ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినం అని అన్నారు. మన దేశ అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

## చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో "ఘనంగా పంద్రాగస్టు" వేడుకలు.



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 15(ప్రజా జ్యోతి)** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ కార్పొరేటర్ కెఎం. గౌరీష్ హాజరై జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షో ఘనంగా ప్రారంభం

## నగరంలోని అగ్రశ్రేణి రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ఒకే వేదికపై



**శేరిలింగంపల్లి,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):** నగరంలో అత్యంత ప్రతిష్టాత్మక రియల్ ఎస్టేట్ ప్రదర్శనగా గుర్తింపు పొందిన క్రెడాయ హైదరాబాద్ ప్రాపర్టీ షో శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సారి ప్రదర్శన థీమ్ ఛాయిస్ ఇస్ యుర్స్ (ఎంపిక మీది)గా నిర్ణయించబడింది. గృహ కొను గోలు దారులకు మరిన్ని అవకాశాలు కల్పించాలన్న సంకల్పాన్ని ప్రతిబింబించే ఈ థీమ్ విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రాపర్టీ షోకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జయదీప్ రెడ్డి,అధ్యక్ష పదవీ-ఎలక్ట్ శ్రీ బి. జగన్నాథ్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. క్రాంతి కిరణ్ రెడ్డి, కన్వీ నర్ కూర శ్రీనాథ్ కో-కన్వీనర్ అరవింద్ రావు మెచినేని, క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ జి. రాం రెడ్డి, క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు ఇంద్రసేన రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ అగర్వాల్, కె. అనిల్ రెడ్డి, వై. రవీ ప్రసాద్, ఖజాంచీ నితీష్ రెడ్డి గూడూర్, సంయుక్త కార్యద ర్శులు శ్రీ సంజయ్ కుమార్ బన్సాల్, శ్రీరామ్ ముసునూరు తదితరులు పాల్గొన్నారు.

మూడురోజులపాటు (ఆగస్టు 15%-%17) జరుగుతున్న ఈ ప్రదర్శనలో నగరవ్యాప్తంగా ఉన్న 70కి పైగా డెవలపర్లు తమ 300కు పైగా ఆర్ఇఆర్ఏ ఆమోదిత ప్రాజెక్టులను అపార్ట్‌మెంట్ కాంప్లెక్సులు, విల్లాలు, ప్లాట్లు, కమర్షియల్ స్పేసులు ఒకే వేదికపై ప్రదర్శించారు. అగ్రశ్రేణి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, సంబంధిత రంగాల ప్రతినిధులు తమ సేవలను, ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నారు. ఈ సందర్భంగా కేడాయి హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జయదీప్ రెడ్డి మాట్లాడుతూ...హైదరాబాద్ ఇప్పుడు గ్లోబల్ సిటిగా




వేగంగా ఎదుగుతోంది. ముఖ్యమంత్రి నాయకత్వంలో గత 18 నెలల్లో తెలంగాణ 'టెలంగాణ మోడల్'గా గుర్తింపు పొందేలా అభివృద్ధి సాధించింది. కీలక ఎంట్రీ పాయింట్ల అభివృద్ధి, రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ జోన్ల ఏర్పాటు, క్రీడా విధానం రూపకల్పన, మౌలిక వసతుల విస్తరణ వంటి చర్యలు నగరాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాయి అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్ష పదవీ-ఎలక్ట్ బి. జగన్నాథ్ రావు మాట్లాడు తూలి , "హైదరాబాద్ ఐటీ, మాన్యుఫాక్చరింగ్, ఫార్మా, ఈవీ, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. 2024లో రూ.1 లక్ష కోట్ల విలువైన గృహ విక్రయాలు జరిగాయి. వాణిజ్య రంగంలో అమెజాన్ అతిపెద్ద క్యాంపస్, గూగుల్ రెండవ అతిపెద్ద క్యాంపస్ ఇక్కడే ఉన్నాయి. ప్రపంచంలోనే వేగంగా 100 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ కమర్షియల్ రియల్ ఎస్టేట్ కలిగిన నగరంగా హైదరాబాద్ నిలిచింది" అన్నారు. క్రీడాయి హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కె. క్రాంతి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, "మన జల వనరులు ఆందోళనకరంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన హైడ్రా కార్యక్రమం భవిష్యత్ తరాల కోసం నీటిని సంరక్షించే విప్లవాత్మక పథకం. అలాగే ఈగల్ కార్యక్రమం మాదక ద్రవ్యాల నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తోంది. స్థిరమైన అభివృద్ధి కోసం నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, పర్యావరణహిత పద్ధతులు ప్రతి ప్రాజెక్టులో అమలు చేస్తామని హామీ ఇస్తున్నాం" అన్నారు.ఈసారి ప్రాపర్టీ షోలో సాంస్కృతిక కార్యక్రమాలు, లైవ్ కాన్సర్టు, నిపుణుల సదస్సులు, ఫుడ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేశారు. నగరంలోని అగ్రశ్రేణి ప్రాజెక్టులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో గృహ కొనుగోలుదారులకు ఇది సువర్ణావకాశమని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు




**కేశంపేట ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో కిష్టయ్య త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ అజాం అలీ జెండాను ఎగరవేశరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ నరహరి మువ్వన్నెల జెండాను ఎగరవేశారు దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వృథా కానివ్వం: రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** మన స్వాతంత్ర్య పోరాటం కేవలం ఒక పోరాటం కాదు. అది లక్షలాది మంది జీవితాల త్యాగాల నుంచి పుట్టిన అద్భుతమైన చరిత్ర. 79 వా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వీరులు త్యాగాల పునాదుల మీదనే మనం ఈ స్వతంత్ర భారతావనిని నిర్మించుకోవాలని రవికుమార్ యాదవ్ తెలిపారు.స్వాతంత్ర దినోత్సవ సందర్భ ంగా కొండాపూర్,మాదాపూర్, వివేకానంద నగర్,కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ హైదర్ నగర్,మియాపూర్, మక్తా హఫేజ్ పేట్,,గచ్చిబౌలి డివిజన్ లలో స్వాతంత్రపు వేడుకలు పాల్గొని నియోజకవర్గ ప్రజలకు , తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నాగుల్ గౌడ్, రాఘవేందర్ రావు, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరా జ్,మాణిక్ రావు, జే.శ్రీను, రాము,డివిజన్ అధ్యక్షులు,మహిళా మోర్చా, ఓ బి సి మోర్చా, యువ మోర్చా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ దూబే కాలనీలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని దూబే కాలనీలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్ట రెడ్డి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటస్వామి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు అనిల్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవం మనకు కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా,స్వాతంత్ర్యం కోసం పోరాడిన అనేకమంది త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకునే రోజు.దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఆయనతో పాటు కాలనీ వాసులు దేశభక్తి నినాదాలు గర్జిస్తూ జాతీయ పతాకానికి వందనం చేశారు. కార్యక్రమంలో రాయల ప్రవీణ్ కుమార్, పిల్లి యాదగిరి, మల్లికార్జున చారి, పోలీస్ హనుమాన్ గౌడ్,



అజీమ్,అప్సర్, అంజయ్య ముదిరాజ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం పిల్లలకు స్వీట్లు పంచిపెట్టి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.లింగంపల్లి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది.

# 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించిన సిజిఎం ఎస్ రాధాకృష్ణ

### స్థానిక ప్రధాన కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయ జెండాను ఎగరవేశారు






**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,స్థానిక ప్రధాన కార్యాలయం, హైదరాబాద్,మన ఉమ్మడి వారసత్వం,విలువలను జరుపుకునే సృజనాత్మక ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా దేశభక్తి గర్వం జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. హైదరాబాద్ సర్కిల్ సిజిఎం ఎస్.రాధాకృష్ణన్,హైదరాబాద్‌లోని కోటిలోని స్థానిక ప్రధాన కార్యాలయంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జాతీయ జెండాను ఎగురవేశారు, ఆ తర్వాత పాల్గొన్న వారందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎస్.రాధాకృష్ణన్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ప్రారంభించారు, భారతదేశం కొరత నుండి స్వయం సమృద్ధికి చేసిన అద్భుతమైన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తూ. రేషన్ లైన్లలో నిలబడి విదేశీ సహాయంపై ఆధారపడి, పిడిఎస్ కోసం గోధుమలను దిగుమతి చేసుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు, దేశం ఇప్పుడు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసి ఆర్థిక స్థితిస్థాపకతను సాధించే దశకు చేరుకున్నాము. జాతి నిర్మాణంలో పౌర సంస్థలు పోషించిన కీలక పాత్రను ఆయన నొక్కిచెప్పారు, వాటిలో అత్యంత ప్రభావవంతమైనదిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను గుర్తించారు. పరిశ్రమ సేవల నుండి విద్య,ఆరోగ్య సంరక్షణ వరకు, ఎస్.బి.ఐ భారతదేశ అభివృద్ధికి మూలస్తంభంగా ఉంది. గర్వంగా,ఆయన ఎస్ బి ఐ యొక్క హోదాను అతిపెద్ద వాణిజ్య బ్యాంకుగా,అత్యంత లాభదాయక సంస్థగా,ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయ బ్రాండ్‌లలో ఒకటిగా గుర్తించారు. తెలంగాణలో ఎస్బిఐ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సిజిఎం సర్ ఒక ధైర్యమైన నిబద్ధతను ప్రకటించారు. ఈ సంవత్సరం ప్రతి జిల్లాలో మార్కెట్ వాటాను 1% పెంచడం. ఎస్బిఐ యొక్క సమ్మిళిత బ్యాంకింగ్ నీతిని బలోపేతం చేస్తూ,ఈ లక్ష్యంలో ఐక్యంగా ఉండాలని ఆయన అన్ని నాయకులు సిజిఎం లు, జిఎంసి, బిజీఎంఎస్, ఏజిఎం లు, ఉద్యోగి సంఘాలు పిలుపునిచ్చారు. ఎస్.రాధాకృష్ణన్ ఈశాన్య ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు,అక్కడి లాజిస్టిక్ సవాళ్లను తెలంగాణలోని ప్రాప్యత,అవకాశాలతో పోల్చారు. ఇక్కడ అందుబాటులో ఉన్న అధికారాలను,బాధ్యతను అందరూ గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. షెన్‌బాగా దేవి అధ్యక్షురాలు, ఎస్ బిఐ లేడీస్ క్లబ్,రవి కుమార్ వర్మ, (జనరల్ మేనేజర్ ఎన్ డబ్ల్యు-1),సతీష్ కుమార్, (జనరల్ మేనేజర్ ఎన్ డబ్ల్యూ-2),డిప్యూటీ జనరల్ మేనేజర్లు,ఇతర సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ కు ఉత్తమ సేవా పథకం

### సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి చేతిలో మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్



**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమంగా సేవలు అందించిన పోలీసులకు అవార్డులను ప్రకటించింది. 1984 కానిస్టేబుల్ గా అపాయింట్మెంట్ అయినా శంషాబాద్ శ్రీనివాస్, 2010 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్,2017 లో ఏఎస్ఐగా ప్రమోషన్ పొంది, 2021లో సబ్ ఇన్స్పెక్టర్గా ప్రమోషన్ పొందాడు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకటించిన ఉత్తమ సేవా పథకంకి శంషాబాద్ ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఎంపికయ్యారు. శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవ పథకం అవార్డును సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపిఎస్ అందజేశారు.

# హైదర్‌నగర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** భారత 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదర్ నగర్ (123) డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేసి జెండా వందనం స్వీకరించి, అందరికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదర్ నగర్ లోనీ మదర్సా స్కూల్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. తదనంతరం సమతా నగర్ కాలనీ లోని కార్పొరేటర్ కార్యాలయంలో వెస్టర్న్ హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్, జై భరత్ నగర్ కాలనీ, హెచ్ఎంటీ హిల్స్ కమ్యూనిటీ హాల్ మొదలగు చోట్ల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికి, అలానే హైదర్ నగర్ డివిజన్ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత జాతి స్వేచ్చా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో, గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలు

### జంపన ప్రతాప్ తో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .ఆగష్టు . 15 ( ప్రజా జ్యోతి ):** కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలు ముప్పిడి మధుకర్ అద్వర్యం లో కంసారి బజార్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిధిగా ఫల్గుణి జంపన ప్రతాప్ తో కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు , అంతకుముందు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు , ఈ సందర్బంగా అయన అభిమానులు కార్యకర్తలు పెద్ద సంక్యలో తరలివచ్చి జంపన ప్రతాప్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమం లో స్థానికులు బద్ధం బల్వంత్ రెడ్డి , ఒకటవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ మారుతీ గౌడ్ , వరద రాణి , నరేందర్ , ప్రభుకుమార్ గౌడ్ , అశోక్ , కరణ్ సింగ్ , వరా కుమార్ , తదితరులు పాల్గున్నారు .

# కుంట్లూరు హైస్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామం లో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా స్కూలు ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ స్కూల్ సిబ్బంది, విద్యార్థులతో కలసి ర్యాలీగా బయలుదేరి కుంట్లూరు గ్రామంలో తిరిగి మరల హైస్కూల్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు భారతజాతి గొప్పతనాన్ని తెలియజేసే విధంగా నినాదాలు చేస్తూ భరతమాతకు జేజేలు పలికారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ గావించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలు అటు స్కూల్ సిబ్బందిని ఇటు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం స్కూల్ సిబ్బంది మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్లను తెంచి వేసేందుకు ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి అలుపెరుగని పోరాటాలు కొనసాగించి భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు ప్రసాదించారన్నారు. భావి భారత పౌరులుగా నేటి విద్యార్థులు వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచం నలుమూలల చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, సతీష్ కిషన్, శ్రీనివాస్, భాగ్యమ్మ, శ్రీదేవి, అటెండర్ అన్వర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిలో

# అందరూ భాగస్వాములు కావాలి


**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలార్దేవుపల్లి బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో 200 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**పార్టీలో చేరిన సోమ శ్రీనివాస్ గుప్తా తోపాటు ఇతరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి నగర్ కాలనీ జిహెచ్ఎంసి మాజీ వార్డ్ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా బిఆర్ఎస్ పార్టీని వీడి తన 200 మంది అనుచరులతో పాటు శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగ ప్రజల సంక్షేమం కొరకే అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకు వెళు తున్నారన్నారు.సోమ శ్రీనివాస్ గుప్తా పార్టీలో చేరడంతో బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం అభివృద్ధి కొరకు రోజుకు 18 గంటల పాటు నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు రేవంత్ రెడ్డి చేస్తున్న



అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు.

సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా పేదల పక్షాన ఉండి కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సోమ శ్రీనివాస్ గుప్తా, సందీప్ గుప్తా, కాళిదాసు, హనుమంత్, సాగర్, కిషోర్, రవి, నాగరాజ్ ముదిరాజ్,జగన్, దుర్గ ప్రసాద్, మల్లేష్ గుప్తా, ప్రకాష్, నరసింహ, లక్ష్మణ్, శ్రీనివాస్, సాగర్, పూజారి రవి, నవీన్ గుప్తా, రవీందర్ రెడ్డి, సిద్ధప్ప, దినేష్, జగదీష్ నాయుడు, మహేష్, నవీన్, పాపిరెడ్డి, శ్రీనివాస్, చంద్రకళ, లలిత, రాములు, ఉప్పరి రాజు, సాగర్, వెంకటయ్య, కిరణ్, పాల్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయ్, రాముగౌడ్, ప్రేమ్ గౌడ్, జయప్రకాష్, సరికొండ వెంకటేష్, ఓం ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య గుప్త, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఘట్ కేసర్, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి )** ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేట్ కళాశాలల్లో రెవిన్యూ, మున్సిపాలిటీ కార్యాలయల్లో రిపబ్లిక్ డే ను పునస్కరించుకొని 15వ ఆగస్టు జాతీయ జెండాను ఎగురవేశారు, పురపాలక సంఘం లో మున్సిపల్ కమిషనర్ రాజేష్, జెండాను ఎగురవేశారు, మాజీ చైర్మెన్ పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిఫల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల యాదవ్, ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ ముదిరాజ్, బోయిన వెంకటేష్, సంగీత, శోభా రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## తారానగర్ తుల్జా భవాని వారిని అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరణ

**నాలుగవ శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారి ప్రణీత్ కుమార్**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తారా నగర్ లోని తుల్జా భవాని మాతను నాలుగవ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పసుపు కొమ్ములతో అమ్మవారిని ఘనంగా అలంకరించారు. ఆలయ పూజారి ప్రణీత్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రావణ నాలుగవ శు క్రవారం పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన కార్యక్రమము చేశారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పూజారిలు కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు..

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విశ్వకర్మ సంఘం ప్రతినిదులు..**



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ .ఆగస్టు15.( ప్రజా జ్యోతి)** భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో. ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సంఘ అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్. సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారి, కోశాధికారి బోనాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కటకం చక్రపాణి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ప్రజలు శు క్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. నియోజక వర్గంలోని మోండా డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తీ,రెజిమెంటల్ బజార్,రసూల్ పుర వార్డు2 పరిధిలోని కంగల్ చౌరస్తా,నారాయణ జోపిడి డబుల్ బెడ్ రూం ఇండ్లు,అన్నానగర్ ఆటో స్టాండ్,3వ వార్డు అన్నానగర్ చౌరస్తా,బోయిన్ పల్లి1,6వ వార్డుల పరిధిలోని వాయునగర్,సెవెన్ టెంపుల్స్,బోయిన్ పల్లి చౌరస్తా,ముదిరాజ్ సంఘ భవనం,5వ వార్డు పరిధిలోని బ్రూక్ బాండ్ కాలనీ,7వ వార్డు వనిత ఎంక్లేవ్,బొల్లారం 8వ వార్డు సాధన మందిర్ చౌరస్తాలలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్యం సిద్ధించిందని,అలాంటి వారి త్యాగాలను భవిష్యత్తు తరాలు కూడా గుర్తు పెట్టుకుని భావిభారత నిర్మాణంలో పాలు పంచుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుస్తు దేశ సమగ్రతకు పాటు పడాలని సూచించారు.ముఖ్యంగా నేటి యువత మద్యం,మత్తు పానీయాలకు బానిసలుగా మారకుండా దేశానికి వెన్నుముకైన యువత ఆర్థికంగా అభివృద్ధి చెందుతు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో తమవంతు కృషిలో పాలుపంచుకోవాలని కోరారు.అదేవిదంగా1వ వార్డు పరిధిలోని న్యూ బోయినపల్లి,బాపూజీనగర్,కడక్ పుర,నేతాజీనగర్,సంజీవయ్య నగర్,కంసారి



బజార్,చిన్నతోకట్ట,6వ వార్డు పరిధిలోని సీతారాపురం,గణేష్ కాలనీ,డైమండ్ పాయింట్,హకర్స్ అసోసియేషన్,సెంటర్ పాయింట్,3వ వార్డు పరిధిలోని మస్తానా చౌరస్తా,మడఫోర్ట్ ఓల్డ్ బస్తీ,మడఫోర్డ్ అంబేద్కర్ నగర్,బాలంరాయి ఈద్గా,అంబేద్కర్ నగర్ బస్తిల్లో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ జాతీయ పతాకం ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎందరో మహనీయుల త్యాగఫలంతో సిద్దించిన స్వాతంత్ర్యం వల్ల మనం స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

### ప్రధానోపాధ్యాయులు రామారావు

### అంతారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**చేవెళ్ల ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర భారతదేశం కోసం ఎందరో మహనీయుల త్యాగాల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని అంతారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు అన్నారు. చేవెళ్ల మండలంలోని అంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామారావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు అందరినీ అలరించాయి. ఈ వేడుకలకు హాజరైన విశ్రాంత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, జూనియర్ లెక్చరర్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కెప్టెన్ అంజన్ గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు అంజయ్య గౌడ్, నాయకులు శ్రీశైలం పాఠశాల అభివృద్ధికి తమ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారాలు అందిస్తామని ప్రకటించడం పట్ల ప్రధానో పాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలో, వివిధ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మణికంఠ, శివాజీ యూత్ అధ్యక్షుడు పాండు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ వేడుకలలో మాజీ ఉప సర్పంచులు జుట్టు సుధాకర్, అనసూయ, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, ఉపాధ్యాయులు శివ కుమార్, హథీరామ్, బుచ్చిబాబు, హనీ, హైమవతి, టీచర్, రేష్మా, ఉమాదేవి, విద్యార్థులు, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం.



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న బ్రిటిష్ సామ్రాజ వాదులను తరిమికొట్ట డానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలు ఈ దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. అలాంటి త్యాగ వీరుల ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా రాంగోపాల్ పేట డివిజన్ లోని జనరల్ బజార్ లో బెంగాలీ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుర్మ హేమలత, టి మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, లక్ష్మీపతి, ఏసూరి మహేష్, కిషోర్, శ్రీహరి నరేందర్, శేఖర్, ఆంజనే యులు, ఆరీఫ్, సత్యనారాయణ, అబ్బాస్, ఆనంద్ పాటిల్, చంద్ర ప్రకాష్, బెంగాలీ సమాజ్ కమిటీ సభ్యులు పబ్బా ప్రకాష్, అబుల్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, కోటేశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో జెండా ఆవిష్కరించిన సీఐ మల్లేష్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి)** శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ రక్షణ, శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ ఎప్పుడు ముందుంటుందని, అలాగే దేశ అభివృద్ధిలో పోలీస్ పాత్ర ఎంతో ఉందని అన్నారు, పెట్టుబడులు రావాలన్నా, ప్రజలు శాంతి భద్రతలతో ఉండాలన్న, సుఖ సంతోషాలతో ఉండాలన్న పోలీసులు యొక్క కృషి ఎంతో ఉందని అన్నారు. ఎప్పుడు ప్రజలకి అందుబాటులో ఉంటామని ముఖ్యంగా తెలంగాణ పోలీస్, సైబరాబాద్ పోలీస్, అలాగే జీడిమెట్ల పోలీస్ అందరూ ఆలోచన మరియు ఆచరణ, జీడిమెట్ల పోలీస్ అనే నినాదంతో ముందుకు వెళుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ ప్రజల యొక్క సుఖసంతోషాలలో మేము కూడా భాగస్వామ్యం అయ్యేవిధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ సీఐ కనకయ్య, మరియు పోలీస్ సిబ్బంది లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ

### సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**చేవెళ్ల ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాల ఫలాలు అందరికీ అందాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని అనెక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు అమరులయ్యారని వారి త్యాగాలకు ప్రతిఫలంగా 1947 ఆగస్టు 15 తేదీన దేశానికి బానిసత్వం పోయి స్వేచ్ఛాయుత వాతావరణం వచ్చిందని గుర్తు చేశారు. మహనీయుల త్యాగాల ఫలాలు అందరికీ అందడం లేదని కొంతమంది బడా బాబులకు పెట్టుబడి వర్గాలకు మాత్రమే అందుతున్నాయని పేదవాడు పేదవాడిగానే మిగిళ్ళిపోతున్నాడని ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవుతున్నాడు అన్నారు. పేదవాడు కూడు కోసం గుడ్డ కోసం గూడు కోసం ఇంకా పోరాటం చేయవలసి వస్తుందని వాపోయారు. యువతరం అంతా దేశం కోసం ఆలోచన చేయాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం సుధాకర్ గౌడ్ వడ్ల మంజుల కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు షూ, బెల్టులు, అందించిన గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్....



శంకర్ పల్లిబీ ఆగస్టు 15.( ప్రజా జ్యోతి) 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామ మాజీ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పొడవు శ్రీనివాస్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు షూ, బెల్టులు, బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ధాన్యమైన విద్యను అందించాలని కోరారు. మధ్యాహ్న భోజనం నిర్లక్ష్యం చేయకుండా రుచికరంగా వండి విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బయన్న, సామయ్యఏ ఏ పీ సి చైర్మన్ లక్ష్మి, మాజీ వార్డు సభ్యులు సురేందర్, వెంకట్ రెడ్డి, శంకర్ పల్లి ఏఎంసి డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సహాయ కార్యదర్శి తొండ యాదయ్య, ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఉపాధ్యాయులు రాజు, సంగీత, బాలమణి, గ్రామ పెద్దలు రాంరెడ్డి, సత్యనారాయణ, టీజీ. రవి, మల్లేష్, యువజన సంఘం నాయకులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 119డివిజన్ నాయకులు ఏనుగు తిరుపతి జాతీయ జెండా ఆవిష్కరించి పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్థానిక ప్రజలకు స్వాతంత్ర్య దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతు ఎందరో స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు.నాటి స్వాతంత్ర సమరయోధులైన భగత్ సింగ్,వీర సావర్కర్,సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామ రాజు లాంటి మహనీయుల ప్రాణ త్యాగాలు ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని,వారి ఆశయ సాధనకు,వారు కలలు కన్న నవ భారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు దృఢ సంకల్పంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మక్కల నర్సింగరావు,నల్లోళ్ళ శేఖర్,రమేష్,హర్జీత్ సింగ్,పాస్టర్ చిన్న తిరుపతి,మహేష్,రాజేష్ యాదవ్,సోను పటేల్,షబ్బీర్,ప్రమోద్,వెంకటేష్,వరుణ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా దేశ భక్తికే ప్రాధాన్యం యిచ్చిన నాయకులూ

### జాతీయ జండా ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ నాయకుడు జంపన ప్రతాప్ , బీజేపీ నాయకుడు బానుక మల్లికరాజున్ , బి ఆర్ ఎస్ నాయకుడు పాండు యాదవ్ .



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . ఆగష్టు . 15 .( ప్రజా జ్యోతి ): కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీలను పార్టీ జండాలు ఎజండాలను వదిలి దేశ భక్తికే ప్రాధాన్యం యిస్తూ ఒకే వేదిక పైన జాతీయ జండాను ఎగురవేసి బోయినపల్లి ప్రజలలో దేశ భక్తిని పెంపొందించారు , శుక్రవారం స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బోయినపల్లి వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిరవహించుకున్నారు వాడవాడలా జాతీయ జండాలు ఎగురవేసి దేశ భక్తి ని చాటుకున్నారు , ఈ నేపథ్యం లో సీతారాం పురం , భవాని నగర్ , సాయిబాబా కాలనీ ల అసోసియేషన్ ల అద్వర్యం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు కాంగ్రెస్ నాయకుడు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ,బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్ , బి ఆర్ ఎస్ నాయకుడు బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ లు ఒకే వేదిక పైన ముఖ్య అతిథులుగా ఫల్గుణి జాతీయ జండాను ఎగుర వేసి పార్టీలు కాదు దేశం ముఖ్యమని స్థానిక ప్రజలలో దేశ భక్తి నింపారు , అంతేకాకుండా జంపన ప్రతాప్ పుట్టిన రోజు ఇదే రోజు కావడం తో కేక్ ను కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఇలాంటి కార్యక్రమాలు అందరూ కలిస్ ఒకే వేదికపైన జరుపుకోవడం అందంగా ఉందని ఈ లాంటి కార్యక్రమాలకు పార్టీలతో పనిలేకుండా వేడుకలు జరుపుకుంటూ ప్రజలకు ఆదర్శనంగా నిలవాలని అన్నారు , భారత జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు, మన సమిష్టి గర్వం మరి యు ఐక్యతకు లోతైన ప్రాతినిధ్యం అని అన్నారు ఇది మన స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యసాహసాలను గుర్తు చేస్తుంది.కాషాయంరంగు ధైర్యం మరియు త్యాగాన్ని సూచిస్తుంది, హిందూ ధర్మాన్ని, సూచిస్తుందని తెలుపు రంగు శాంతి మరియు సత్యానికి చిహ్నం.ఆకుపచ్చ భూమి సారవంతత మరియు శ్రేయస్సును సూచిస్తుంది. అశోక చక్రం ధర్మం మరియు న్యాయానికి ప్రతీక.అని గుర్తు చేశారు కాబట్టి, జెండాను చూసిన ప్రతిసారి, మనం మన దేశం యొక్క చరిత్ర, సంస్కృతి, మరియు విలువలను గుర్తుచేసుకుంటాము. ఇది మనందరినీ ఏకం చేసే ఒక శక్తివంతమైన సంకేతం అని అన్నారు, కార్యక్రమం లో స్థానిక కాలనీ వాసులు అసోసియేషన్ సభ్యులు , గోపాల్ గౌడ్ , శంకరయ్య , వెంకటేశం , షకీబ్ , చారీ. శ్రీనివాస్ సత్యనారాయణ , తదితరులు పాల్గున్నారు

## కేశంపేట పోలీస్స్టేషన్లో జెండా ఆవిష్కరించిన సిఐ నరహరి



కేశంపేట ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) శుక్రవారం 79వ స్వతంత్రయ దినోత్సవ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సిఐ నరహరి ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం సిఐ నరహరి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వతంత్రియా సమరయోధుల స్ఫూర్తితో దేశ రక్షణ శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీస్ స్టేషన్ వ్యవస్థ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అలాగే దేశాభివృద్ధిలో పోలీస్ పాత్ర ఎంతో ఉందని అన్నారు ప్రజలు శాంతి భద్రతలతో ఉండాలన్న సుఖసంతోషాలతో ఉండాలని పోలీసుల యొక్క కృషి ఎంతో ఉంటుందని అన్నారు ఎల్లవేళలా ప్రజలకి అందుబాటులో ఉంటామని ముఖ్యంగా తెలంగాణ పోలీసులు అందరూ ఆలోచన మరియు ఆచరణ పోలీసు అని నినాదంతో ముందుకు వెళుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ ప్రజల సుఖసంతోషాలతో మేము కూడా భాగస్వామ్యం అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండాను ఆవిష్కరించిన జనంపల్లి పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 ఆగస్ట్ స్వాతంత్ర జండా వందన వేడుకలు అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్రరావు సమక్షంలో జండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జె పురందరెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం తెచ్చిన మహానుభావులను కొనియాడుతూ వారి కృషి వల్ల భారత దేశం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. కావున స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మేధావులు, పెద్దలకు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, జి ప్రసాద్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కిషోర్, మూర్తి, పురుషోత్తం, జి రాఘవేందర్, బాబ్జి, సూర్యనారాయణ, శ్రీధర్, గణేష్, యూత్ కమిటీ సభ్యులు తదితరులు జెండావందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాపూజీ హైస్కూల్ లో ఘనంగా
# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్**

**చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ చిలకమర్రి రాంరెడ్డి**

**6టివి , జిఎం సాయిబాబా, నవ ప్రభాకర్ రావు, చిట్టిబాబు జబర్దస్త్ టీం**




**శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి):** జగద్గిరిగుట్ట 79 వ జాతీయ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట బాపూజీ హైస్కూల్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్, ఎల్ జి టివి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, చిలకమర్రి రామ్ రెడ్డి జెండా ఎగురవేసి విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపన్యాసంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు.



ఈ సందర్భంగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చిలకమర్రి రాంరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలకు 79 వ స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసి, స్వాతంత్ర్య ఫలాలు ప్రతీ పౌరులకు అందాలని, మహనీయుల అడుగుజాడలలో నడుస్తూ స్వాతంత్రోద్యమ స్పూర్తితో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికతత్వం, అభివృద్ధి సాదించే దిశగా ముందుకు సాగుదాం అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 6టివి జనరల్ మేనేజర్ సాయిబాబా, కరెస్పాండెంట్ నవ ప్రభాకర్ రావు, బాపూజీ హైస్కూల్ చైర్ పర్సన్ లక్ష్మీ, జబర్దస్త్ టీం చిట్టిబాబు విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది



## ఎందరో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం.





**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాల ఫలితమే 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బోయినపల్లిలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్రమ్మ దేవాలయం,అర్జున్ నగర్,సిబిఎన్ నగర్,నాగమ్మ దేవాలయం, రామాలయం ఎదురుగా అంబేద్కర్ నగర్ 150డివిజన్తో పాటు పలు ఏరియాలలో జాతీయ జెండా ఎగురవేసి స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతోమంది దేశభక్తుల ప్రాణత్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత చెడు వ్యసనాలకు గురికాకుండా దేశ అభివృద్ధికి పాటుపడే విధంగా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి,బోయిన పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్,పార్టీ అధ్యక్షుడు కుమార్,జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నారాయణ ముదిరాజ్, యువజన నాయకులుటింకుగౌడ్,దేవరాజ్,శ్యాంరెడ్డి,కుమార్ గౌడ్,నర్సింహ,ఫర్దీన్,ప్రవీణ్, పొన్నాల బాబుస్వామి,కృష్ణమూర్తి,శ్యాం,నాగేష్,మల్లేష్,నవీన్,జగన్,అమర్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఐక్యత అవార్డు-25కు డాక్టర్ ఈ.శంకర్ ఎంపిక

**ఈనెల 19న అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో అందజేత**



**హైదరాబాద్, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు-2025, జాతీయ ఐక్యత అవార్డు-2025 లను సామాజిక సేవలందిస్తున్న డాక్టర్ ఈ.శంకర్ ఎంపిక ను చేశామన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దండ్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త వైద్య రత్న లైయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్,

జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.

## సాయి పద్మజ కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** వందల సంవత్సరాలు భారతదేశాన్ని పట్టిపీడించిన బ్రిటిష్ బ్రిటిష్ పాలకులను తరిమికొట్టడానికి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల మల్లికాణాలు ఈ దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని సాయి పద్మజ ఎవిన్యూ కాలనీవాసులు అన్నారు. శుక్రవారం సాయి పద్మజ ఎవెన్యూ కాలనీలో కల్లూరు కాలనీవాసులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు స్వాతంత్ర సమరయోధుల ఆత్మబలిదానాలు వృధా కాకుండా ఉండేందుకు దేశాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దేశాభివృద్ధికి దోహదపడే విధంగా తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వంశీ,శ్రీనివాస్,నరేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,మల్లికార్జున్,వినీల్ రెడ్డి,సోమేష్ జైన్,వివేక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా పనిచేసే నాయకులు లేరు

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో స్వతంత్ర్య వేడుకలు**

**హజరైన బక్కిని నర్సింహులు, రాజేంద్ర పల్నాటి**



ప్రజలకొరకు పనిచేసే నాయకుడు అనేవాడు చిన్నపిల్లాడి మాదిరిగా నిష్పక్షపాతంగా మెలగాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీకరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. 79వ స్వతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ఎర్రమంజిల్లోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరయ్యారు. నేడు రాజకీయం ఒక పెడత్రోవ పట్టింది. మనకు స్వాతంత్ర్యం రావడానికి ఎంతోమంది మహానుభావులు ఉన్నారు. కాని వారి ఆశయాలను, లక్ష్యాలను నేటి నాయకులు ఎప్పుడో మరిచిపోయారని అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి పతాక ఆవిష్కరణ అనంతరం సంస్థ చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దన్నపనేని సలహదారులు, డా. స్రవంతి. కొన్నె దేవేందర్, గీతానంద్, శరణ్య, మారియా అంతోని, లక్ష్మికళ, రమేశ్‌బాబు, ఆంజనేయులు, వంశీకృష్ణ, రాజేశ్, శివనాగరాజు, దార్ల రాజు తదితరులు పాల్గొన్నారు.